APTEL/25/A2326


# ప్రజలకి చేరువ

సామాన్యుడి ఆయుధం

సంపుటి : 1 | సంచిక : 16 | ఒంగోలు | గురువారం 18-9-2025 | ఎడిటర్ : కుమార్ | పబ్లిషర్ : నరాల మురళి | పేజీలు : 4 | వెల : రూ. 4/-

Ongole | Srikakulam | Vizianagarm | Visakhapatnam | Rajahmundry | Kakinada | Elugu | Vijayawada | Guntur | Kurnool | Kadapa | Chittore | Warangal | Srikakulam | Hyderabad | Mehabubanagar





## అదనపు అంతస్తుల నిర్మాణంలో రాయబేరాల్లో వారే కీలకం

**బీపీఎస్ అమల్లోకి రాకముందే అడ్డదార్లు.. నగరాలు, పట్టణాల్లో భవనాలపై అదనపు ఫ్లోర్ల నిర్మాణం**

**పాత తేదీలతో వాటిని క్రమబద్ధీకరించేలా 'ప్లానింగ్'**

**ప్రజలకు చేరువ ప్రతినిధి :** అనుమతులు తీసుకోకుండానే చేపట్టిన నిర్మాణాల క్రమబద్ధీకరించడానికి బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కానీ అదే తడవుగా నగరాలు, పట్టణాల్లో భవనాలపై అక్రమంగా అదనపు అంతస్తులు నిర్మిస్తున్నారు. వీటిని నియంత్రించాల్సిన పట్టణ ప్రణాళిక అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది బ్రోకర్ల ద్వారా రూ.లక్షల్లో వసూళ్లకు పాల్పడుతున్నారు. వారం రోజులుగా చాలా నగరాలు, పట్టణాల్లో ఈ దందా నడుస్తోంది. క్షేత్రస్థాయిలో పర్యటించడమే మరిచిపోయిన కొంతమంది కమిషనర్లు, పట్టణ ప్రణాళిక ఉన్నతాధికారులకు ఈ అక్రమ నిర్మాణాలు కనిపించడం లేదు. వీరిలో పలువురు కాసులకు కక్కుర్తిపడి పట్టించుకోవడం లేదన్న విమర్శలు కూడా లేకపోలేదు.

**రాయ'బేరాల్లో' కీలకపాత్ర :** అనుమతులు ఉల్లంఘించి చేపట్టిన నిర్మాణాలు. మిగతా 2లో



# సర్కారుపై సర్వే రిపోర్టు

**అమరావతి, ప్రజలకు చేరువ ప్రతినిధి :** ఇదే కూటమి సర్కారు ఫ్లాగ్ షిప్ ప్రోగ్రాంలో ఒకటైన అన్నక్యాంటీన్లలో పారిశుద్ధ్య నిర్వహణ బాగుందని 82.5 శాతం మంది.. 17.5 శాతం మంది బాగోలేదని అభిప్రాయపడినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న కలెక్టర్ల సదస్సులో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. వివిధ ప్రభుత్వ శాఖల పని తీరు.. సంక్షేమ కార్యక్రమాల అమలుకు సంబంధించిన ప్రజాభిప్రాయం ఎలా ఉందన్న అంశంపై పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ సర్వేకు సంబంధించిన రిపోర్టును ఇందులో వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది వ్యవధిలో పాలనపై ప్రజలు ఏమనుకుంటున్నారు? గడిచిన మూడు నెలల్లో పరిస్థితి ఏమిటన్న దానిపై ఆర్టీజీఎస్ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ వెల్లడించారు. కూటమి సర్కారు ఫ్లాగ్ షిప్ ప్రోగ్రాంలో ఒకటైన అన్నక్యాంటీన్లలో పారిశుద్ధ్య నిర్వహణ బాగుందని 82.5 శాతం మంది.. 17.5 శాతం మంది బాగోలేదని అభిప్రాయపడినట్లు పేర్కొన్నారు. అదే సమయంలో ఆహార నాణ్యత బాగుందని 78.3 శాతం.. బాగోలేదని 21.7 శాతం మంది చెప్పినట్లు తెలిపారు. పింఛన్ల పంపిణీపై అత్యధికులు సంతృప్తిని వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు. పింఛనల పంపిణీలో అధికారుల తీరు బాగుందని 87.3 శాతం మంది చెప్పగా.. మొదటి ఏడాదితో పోలిస్తే గడిచిన మూడు నెలల్లో పింఛన్ల పంపిణీ మెరుగుపడినట్లుగా సర్వే తేలినట్లుగా పేర్కొన్నారు. పింఛన్ల పంపిణీలో అవినీతి ఉన్నట్లుగా 12.5 శాతం మంది వెల్లడించారు. రిజిస్ట్రేషన్ల మిగతా 2లో

## జనశక్తికి కృతజ్ఞతలు

**వికసిత్ భారత్ కోసం మరింత ఉత్సాహంతో పని చేస్తా : ప్రధాని మోదీ**

**పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు : మోదీ**




**భోపాల్ :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా దేశవిదేశాల నుంచి శుభాకాంక్షలు వచ్చాయి. ఈ నేపథ్యం లోనే అందరికీ కృతకజ్ఞతలు తెలుపుతూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ సందేహాలు తనకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చా యని, ఇకపై వికసిత్ భారత్‌కలను నెరవేర్చే దిశగా అంకితభావంతో పనిచేస్తాని అన్నారు. 'జనశక్తికి కృతజ్ఞతలు. దేశవిదేశాల నుంచి వచ్చిన శుభాకాంక్షలు, ఆశీర్వాదాలు, ఆప్యాయతతో కూడిన సందేశాలతో ఉప్పొంగిపోయా. ఈ అనురాగం ఎంతో ప్రేరణగా నిలుస్తోంది. కేవలం నా ఒక్కడికే కాకుండా మెరుగైన భారత నిర్మాణం కోసం మిగతా 2లో

**రెండు నెలల్లోపు ఉగ్రవాద బాధితులకు**

## పరిహారం చెల్లించాలి

**ఉగ్రవాద బాధితుల పరిహారంపై జమ్ము కశ్మీర్ కీలక తీర్పు**




**జమ్ము కశ్మీర్ :** సరిహద్దు కాల్పులు, ఉగ్రవాద బాధితులకు పరిహారం కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను నాలుగేళ్ల తర్వాత జమ్ము కశ్మీర్ హైకోర్టు ముగించింది. రెండు నెలల్లోపు బాధితులకు సహాయ ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వానికి ఆదేశించింది. అంతేకాకుండా పరిహారాన్ని నిర్దిష్ట సమయంలోగా నిర్ణయించాలని పేర్కొంది. 2021లో ఉరి పౌండేషన్ ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. 'సివిలియన్ విక్టిమ్స్ ఆఫ్ టెరరిస్ట్, మిగతా 2లో



## నాయకా.. సాగిపో

**ప్రధాని మోదీకి అదిరిపోయేలా 'ఆందీ' జన్మదిన శుభాకాంక్షలు**


**ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్**

**అమరావతి, ప్రజలకు చేరువ ప్రతినిధి :** దేశ, విదేశాల నుంచి.. వ్యాపార, రాజకీయ నాయకుల నుంచి.. సాధారణ ప్రజలు, సమాజంలోని ప్రముఖుల నుంచి భారత ప్రధాని నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి...! ఆయన వ్యక్తిత్వాన్ని కొనియాడుతూ, నాయకత్వ లక్షణాలను ప్రశంసిస్తూ... మరికొంత కాలం దేశానికి సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నారు..! వీటన్నిటిలోకి ప్రత్యేకంగా నిలిచింది ఓ శుభాకాంక్షల సందేశం...! సహజంగా అందరూ భావించినదాని కంటే కాస్త భిన్నంగా, అందరికంటే మిన్నగా ఉందీ 'ఆందీ' సందేశం...!

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ కు ప్రధాని మోదీతో ఉన్న సాన్నిహిత్యం అందరికీ తెలిసిందే. పవన్ నిజాయతీని, వ్యక్తిత్వాన్ని అమితంగా ఇష్టపడే వ్యక్తి మోదీ. అందుకే అది ఎన్డీఏ సమావేశం అయినా, లక్షలాది మందితో మిగతా 2లో

**మెగా డీఎస్సీలో సెలెక్ట్ అయిన అభ్యర్థులకు ఎలాంటి**

## ఆటంకాలు కలగకుండా అవసరమైన చర్యలు




**ఒంగోలు, ప్రజలకు చేరువ ప్రతినిధి :** అమరావతి తరలించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. ఈనెల 19వ తేదీన నిర్వహించే నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో పాల్గొనేందుకు

## విశాఖ జిల్లాలో నేడు స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్ అభియాన్

**మహిళలకు మెరుగైన వైద్యసేవలే లక్ష్యంగా స్వస్థ్ నారీ అభియాన్**

**ప్రత్యేక వైద్యశిబిరాలను నిర్వహించి కుటుంబాలను స్వశక్తిగా బలోపేతం చేయడమే లక్ష్యం**



**విశాఖపట్నం, ప్రజలకు చేరువ ప్రతినిధి :** మహిళలకు మెరుగైన వైద్యసేవలు, ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొత్తగా స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ (ఆరోగ్యవంతమైన మహిళ-శక్తిమంతమైన కుటుంబం) ప్రారం భించాయి. ఈనెల 17 నుంచి వచ్చే నెల 2 వరకూ సమగ్ర ఆరోగ్య ప్రచార, సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. అందుకు అనుగుణంగా విశాఖ జిల్లాలో నిర్దేశిత ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు మిగతా 2లో

**దేశవ్యాప్త ఎస్ఐఆర్‌లో సగం మంది పత్రాలు**

## ఇవ్వాల్సిన పనిలేదు

**అంతకుముందు ఎస్ఐఆర్ సమయాన్నే కటాఫ్ తేదీగా పరిగణిస్తామని ఈసీ వెల్లడి**

**న్యూఢిల్లీ, ప్రజలకు చేరువ ప్రతినిధి :** దేశవ్యాప్త ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై ఎన్నికల సంఘం కీలక వ్యాఖ్యలు చేసింది. చాలా రాష్ట్రాల్లో సగం కంటే ఎక్కువ మంది ఎస్ఐఆర్ ప్రక్రియలో పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని అభిప్రాయపడింది. వీరంతా అంతకుముందు ఆయా రాష్ట్రాల్లో జరిగిన ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొన్నందున త్వరలో చేపట్టే దానిలో పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని బుధవారం ఈసీ పేర్కొంది. 2002- 2004 మధ్య కాలంలో అనేక రాష్ట్రాలు ఎస్ఐఆర్ చేపట్టాయని, తదుపరి సవరణకు ఆ సమయాన్నే కటాఫ్ తేదీగా పరిగణిస్తామని తెలిపింది. బిహార్‌లో 2003లో చేపట్టిన ఎస్ఐఆర్ ను తాజాగా చేపట్టిన మిగతా 2లో

(మొదటి పేజీ తరువాయి)

## అదనపు అంతస్తుల నిర్మాణంలో

అసలు అనుమతులే తీసుకోకుండా చేపట్టిన వాటి క్రమబద్ధీకరణ కోసం ఈనెల 4న మంత్రిమండలి సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకుంది. బీఎస్ఎస్ని అమలు చేయాలన్న ప్రతిపాదనను ఈ నెల 4న మంత్రివర్గ సమావేశం ఆమోదించింది. ఏపీలో భవనాల గరిష్ఠ ఎత్తు పరిమితిని 18 మీటర్ల నుంచి 24 మీటర్లకు పెంచనున్నారు. ఈ మేరకు శాసనసభలో బిల్లు ప్రవేశపెడతారు. 2025 ఆగస్టు 31 నాటికి ఉన్న అక్రమ నిర్మాణాలు క్రమబద్ధీకరించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ముసుగులో పట్టణ ప్రణాళిక అధికారుల సాయంతో పలువురు అదనపు ఫ్లోర్లు జోడిస్తున్నారు. మరోవైపు భవన యజమానులు, అధికారుల మధ్య దళారులు రాయ'బేరాల్లో' కీలకపాత్ర పోషిస్తున్నారు.

100 చదరపు మీటర్ల లోపు విస్తీర్ణం ఉండే భవనాలపై అదనంగా నిర్మించే ఒక్కో అంతస్తుకు రూ.2 లక్షలు చొప్పున, 200–300 చదరపు మీటర్ల భవనాలకు రూ.3 లక్షలు, 300–500 చదరపు మీటర్ల వాటికి రూ.5 లక్షలు, అపార్ట్మెంట్లలో ఫ్లోర్కు రూ.10 లక్షలకు పైగా వసూళ్లు చేస్తున్నారు. విజయవాడ, విశాఖ, గుంటూరు, కాకినాడ, రాజమహేంద్రవరం, ఒంగోలు, మచిలీపట్నం, నెల్లూరు, తిరుపతి, కర్నూలు మొదలైన నగరపాలక సంస్థల్లో ఈ దందా సాగుతోంది. కొన్నిచోట్ల అధికారులు పేరుకు ఒకటి లేదా రెండు ఫ్లోర్లు తొలగించి మిగతా వాటిని అధికారులు పట్టించుకోవడం లేదు.

**పాత తేదీలతో క్రమబద్ధీకరణ :** సెప్టెంబరు 1 తర్వాత నుంచి నిర్మించిన అదనపు అంతస్తులన్నీ 2025 ఆగస్టు 31కి ముందువిగా చూపుతూ, పాత తేదీలతో క్రమబద్ధీకరించేలా పులువురు పట్టణ ప్రణాళిక అధికారులు బ్రోకర్లు, భవన యజమానులతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు. అదనపు అంతస్తులను వేసుకోవడానికి, వాటిని క్రమబద్ధీకరణకు వేర్వేరుగా ధరలు నిర్ణయించి వసూళ్లు చేస్తున్నారు. బీపీఎస్ లేకుండా నిర్దేశించిన దాని కంటే అదనపు ఫ్లోర్లు వేయడానికి లేదు. టీడీఆర్ బాండ్లతో వేసే వెసులుబాటున్నా, ఖర్చుతో కూడినది కావడంతో అంతా ఉపయోగించడం లేదు. అక్రమ నిర్మాణాల క్రమబద్ధీకరించే అవకాశం ఉండటంతో పలువురు అడ్డదార్లు తొక్కుతున్నారు.

## సర్కారుపై సర్వే రిపోర్టు

విభాగానికి సంబంధించి స్లాట్ బుకింగ్ సజావుగా సాగుతున్నట్లుగా 65.3 శాతం మంది పేర్కొనగా.. 36.8 శాతం మంది అవినీతి ఉందన్నారు. రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో సమస్యలు ఉన్నట్లుగా 32.7 శాతం మంది పేర్కొన్నారు. పట్టాదారు పాస్ పుస్తకం కోసం అదనపు మొత్తాన్ని వసూలు చేస్తున్నట్లు 24.7 శాతం మంది.. నోటీసులు ఇవ్వలేదని 43.5 శాతం మంది.. ఫీల్డ్ విచారణ చేపట్టలేదని 41.8 శాతం మంది చెప్పినట్లుగా వెల్లడైంది. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా జరుగుతున్నట్లుగా 62.8 శాతం మంది పేర్కొంటే.. ఓల్టేజి తగినంతగా లేదని 43.6 శాతం మంది పేర్కొన్నారు. విత్తనాలు సకాలంలో అందటం లేదని 35 శాతం మంది.. నాణ్యత సరిగా లేదని 37 శాతం మంది రైతులు పేర్కొన్నట్లుగా తెలిపారు.దీపం పథకం కింద ఉచిత సిలిండర్ల సరఫరా చేసే డెలివరీ బాయ్స్ డబ్బు డిమాండ్ చేస్తున్నట్లుగా 39 శాతం మంది పేర్కొనగా.. వారి ప్రవర్తన బాగుందని 78.9 శాతం మంది పేర్కొన్నట్లు తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్లలో పారిశుద్ధ్య నిర్వహణ.. సీటింగ్ విధానం బాగోలేదని 43.7 శాతం మంది.. తాగునీటి సదుపాయం లేదని 46.9శాతం మంది.. టాయిలెట్ల నిర్వహణ బాగోలేదని 41.8 శాతం మంది పేర్కొన్నట్లు సర్వేలో వెల్లడైంది. ఇసుక తగినంత అందుబాటులో ఉన్నట్లుగా 65.6 శాతం మంది పేర్కొంటే.. దొరకట్లేదని 34.4 శాతం మంది అభిప్రాయపడినట్లుగా పేర్కొన్నారు. మొత్తంగా కూటమి పాలన బాగుందన్నట్లుగా సర్వే రిపోర్టులోని అంశాలు వెల్లడించటంతో పాటు.. నెగిటివ్ అంశాల్ని సైతం సరైన రీతిలో ప్రస్తావించారన్న అభిప్రాయం వ్యక్తమైందని చెప్పాలి.

జగన్ కంటే విశాఖ మీద ప్రేమ ఆయనకేనా ? అయితే 2024 ఎన్నికల్లో మంచి మెజారిటీతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు 2019లో తాను ఎందుకు ఓటమి పాలు అయ్యానో తప్పులు తెలుసుకున్నారు అని అంటారు. విశాఖను పరిపాలన రాజధాని చేస్తామని ఆనాటి ముఖ్యమంత్రి జగన్ అన్నారు. తాను విశాఖ నుంచి పాలన చేయాలనుకుంటే సీఎం ఆఫీస్ కోసం మంచి భవనం అని రుషికొండ మీద అద్భుతమైన పాలెస్ కట్టించారు అని కూడా ప్రత్యర్థులు అంటారు. వైసీపీ అధికారంలో ఉన్నపుడు అది ఆయన అధికార నివాసం కోసం అని ఎక్కువగా వినిపించేది. జగన్ ప్యాలెస్ అని విపక్షాలు ఆనాడు రచ్చ చేసేవి. కట్ చేస్తే జగన్ విశాఖకు సీఎం హోదాలో పెద్దగా వచ్చింది లేదు, పైగా ఎంతో బాగా తాము కట్టామని వైసీపీ నేతలు పదే పదే చెప్పుకునే రుషికొండ ప్యాలెస్ ని సైతం జగన్ సందర్శించలేదు తన కాలు కూడా అక్కడ పెట్టకుండానే ఆయన మాజీ సీఎం అయిపోయారు. ఫోకస్ పెంచిన బాబు : అయితే 2024 ఎన్నికల్లో మంచి మెజారిటీతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు 2019లో తాను ఎందుకు ఓటమి పాలు అయ్యానో తప్పులు తెలుసుకున్నారు అని అంటారు. ప్రాంతీయ అభివృద్ధి విషయంలో విపక్షంగా వైసీపీ చేసిన విమర్శలను ఆయన దృష్టిలో ఉంచుకుని ఇపుడు వాటి మీదనే ఫోకస్ పెడుతున్నారు. అటు రాయలసీమను ఇటు విశాఖ సహా ఉత్తరాంధ్ర ను అభివృద్ధి చేసేందుకు ఉత్సాహం చూపిస్తున్నారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు రాయలసీమ జిల్లాలలో టూర్లు ఎక్కువగా చేస్తున్నారు అలాగే ఉత్తరాంధ్రాలో సైతం ఆయన తన అధికార పర్యటనలు అధికం చేస్తున్నారు.

పేరు చెప్పకుండానే : జగన్ మాదిరిగా చంద్రబాబు విశాఖను రాజధాని అనలేదు. విశాఖ నుంచే పాలిస్తామని కూడా చెప్పలేదు. కానీ ఆయన విశాఖలోనే ఎక్కువగా పర్యటనలు చేస్తున్నారు. ఒక విధంగా విశాఖ నుంచే పాలిస్తున్నారు అని చెప్పాల్సి ఉంది. కీలకమైన సదస్సులు అన్నీ విశాఖలోనే పెడుతున్నారు. ఈ మధ్యకాలంలో చంద్రబాబు నాలుగైదు సార్లు విశాఖ వచ్చారు అంటే ఆయన ఈ నగరానికి ఇస్తున్న ప్రయారిటీ అంతా ఇంతా కాదు, సీఎం మా సిటీలోనే ఉన్నారు అన్నది వైజాగ్ వాసులు హ్యాపీగా ఫీల్ అవుతూ చెప్పుకునే విషయంగా ఉంది. అంతే కాదు నవంబర్ నెలలో గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ ని కూడా చంద్రబాబు విశాఖ వేదికగా ఏర్పాటు చేశారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సమ్మిట్ కి దేశ విదేశాల నుంచి దిగ్గజ పారిశ్రామిక వేత్తలు వస్తున్నారు. అలాగే రాష్ట్ర కేంద్ర మంత్రులు కీలక నేతలు అంతా హాజరవుతున్నారు. విశాఖ మా గుండెలలో ఉంటుంది అని గత నెలలో విశాఖ వచ్చిన మంత్రి నారా లోకేష్ అన్న మాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. విశాఖ ఎపుడూ టీడీపీని ఆదరిస్తూ వచ్చింది. కంచుకోటగా నిలిపింది. 2019 ఎన్నికల్లో సైతం విశాఖ టీడీపీని కాచుకుంది అని లోకేష్ చెప్పారు. టీడీపీ అధినాయకత్వం అలాగే భావిస్తోంది. అంతే కాదు వైసీపీ రాజధాని అన్నా కూడా ఆ వైపు చూడకుండా టీడీపీకే ఓటేసింది. అలా టీడీపీనే గట్టిగా నమ్మింది. దాంతో ఆ అభిమానంతో విశాఖ సహా ఉత్తరాంధ్రకు ఎంతో చేయాలని టీడీపీ పెద్దలకు ఉంది అని అంటున్నారు. అమరావతి ఏపీకి రాజధాని అయినా దానితో సమానంగా విశాఖను అలాగే తిరుపతి కర్నూల్ లను అభివృద్ధి చేస్తామని సమగ్రమైన అభివృద్ధిని సాధిస్తామని ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు అనేక సార్లు చెప్పారు. దాంతో మరోసారి ప్రాంతే అసమానతలు అని ఎవరూ మాటెత్తకుండా వైసీపీకి ఎక్కడా చాన్స్ ఇవ్వకుండా చంద్రబాబు త్రివిక్రముడు అవతారంలో మూడు ప్రాంతాల మీద తన కాలు మొపుతూ ఉత్తరాంధ్రా మధ్యాంధ్ర రాయలసీమ అన్నిటా తన ముద్ర బలంగా ఉండేలా చూసుకుంటున్నారు. దాంతో విశాఖ అంటే నోటి మాటలతో ప్రేమ కాదు అభివృద్ధి చేస్తూ తరచూ సిటీలో అధికార కార్యక్రమాలు నిర్వహిస్తూ బాబు చూపిస్తున్నదే అసలైన ప్రేమ అని తమ్ముళ్ళు అంటున్నారు.

## జనశక్తికి కృతజ్ఞతలు

మనమంతా కలిసి చేస్తున్న పనులకు ఆశీర్వాదంగా భావిస్తున్నా. మరోవైపు, దేశవ్యాప్తంగా వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దేశవాసుల్లో అంతర్లీనంగా ఉన్న ఈ మంచితనమే సమాజాన్ని నిలబెడుతోంది. సానుకూల దృక్పథం, ఆశావాదంతో అన్ని సవాళ్లను అధిగమించేందుకు ధైర్యాన్ని అందిస్తోంది. వికసిత్ భారత్' కలను సాకారం చేసేందుకు మరింత శక్తి, అంకితభావంతో పనిచేయాలని నిశ్చయించుకున్నా. అందరికి మంచి ఆరోగ్యం, శ్రేయస్సు కోసం ప్రార్థిస్తున్నాను' అని ప్రధాని మోదీ రాసుకొచ్చారు.

**నిజాం పాలనలో హైదరాబాద్లో ఎన్నో దారుణాలు: మోదీ :** హైదరాబాద్ సంస్థానంలో నిజాం పాలన సమయంలో అనేక దారుణాలు జరిగాయని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. మధ్యప్రదేశ్లోని ధార్ జిల్లాలో నిర్వహించిన బహిరంగ సభలో బుధవారం ఆయన మాట్లాడారు. భారతదేశంలోని కోట్లాది మంది తల్లులు, సోదరీమణులు పుట్టినరోజు సందర్భంగా తనను ఆశీర్వదించారని చెప్పారు. అందుకు తానెంతో కృతజ్ఞుడినని చెప్పారు.

**అణు ముప్పులకు నవ భారతం భయపడదు! :** "1948లో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉక్కు సంకల్పాన్ని దేటశం చూసింది. ఎంతో ధైర్య సాహసాలు చూపించి హైదరాబాద్ను దేశంలో విలీనం చేశారు. దీంతో నిజాం అకృత్యాల నుంచి సంస్థానానికి విముక్తి లభించింది. భారతదేశ గౌరవం తిరిగి నిలబెట్టింది. దీనికి గుర్తుగా హైదరాబాద్ విమోచన దినం నిర్వహిస్తున్నాం. అక్కడ గొప్ప వేడుకలు జరుగుతున్నాయి. దేశ ఐక్యత కోసం మన సైనికులు అనేక త్యాగాలు చేశారు. అణు ముప్పులకు నవ భారతం భయపడదు" అని మోదీ తెలిపారు. స్వదేశీ వస్తువులనే వినియోగించాలని మోదీ పిలుపునిచ్చారు. ఇది పండుగల కాలమని, స్వదేశీ మంత్రాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. దానిని మన జీవితాల్లో చేర్చుకోవాలని చెప్పారు. "మీరు ఏది కొనుగోలు చేసినా, అది మన దేశంలోనే తయారు చేసి ఉండాలి. ఎవరైనా భారతీయుల చెమటను భరించాలి అని నా 140 కోట్ల మంది తోటి దేశస్థులకు నేను వినయంగా అభ్యర్థిస్తున్నాను. అది నా భారతదేశ నేల పరిమళాన్ని కలిగి ఉండాలి" అని మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత సైనికుల ధైర్యసాహసాల గురించి కూడా ప్రధాని మాట్లాడారు. "భారతమాత భద్రత దేశ అత్యున్నత ప్రాధాన్యం. పాకిస్థాన్? నుంచి వచ్చిన ఉగ్రవాదులు మన కుమార్తెలు, సోదరీమణుల గౌరవాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా స్పందిస్తూ, మేము ఉగ్రవాద లాంచ్ ప్యాడ్లను ధ్వంసం చేశాం. అనేక మంది ఉగ్రవాదులను మట్టుబెట్టాం" అని మోదీ తెలిపారు. మన ధైర్య సైనికులు పాక్?ను మోకాళ్లపైకి తెచ్చారని చెప్పారు.

**దేశంలోని తొలి పీఎం పార్క్కు మోదీ శంకుస్థాపన :** అంతకుముందు దేశంలోని మొట్టమొదటి ప్రధాన మంత్రి మెగా ఇంటిగ్రేటెడ్ టెక్స్టైల్ రీజియన్ అండ్ అప్పారెల్ పార్క్కు మోదీ శంకుస్థాపన చేశారు. స్వస్థ్ నారీ సశక్త్ పరివార్, రాష్ట్రీయ పోషణ్ మాహ్ ప్రచారాలను కూడా ప్రారంభించారు. మధ్యప్రదేశ్, తెలంగాణ, గుజరాత్, కర్ణాటక, ఉత్తర్ప్రదేశ్, మహారాష్ట్రలోని ఏడు ప్రదేశాలలో ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, సౌకర్యాలతో పెద్ద ఎత్తున వస్త్ర తయారీ కేంద్రాలను స్థాపించడానికి కేంద్రం మిత్రా పథకాన్ని ప్రారంభించింది. ధార్ జిల్లాలోని భైన్సోలా గ్రామంలో దాదాపు 2,158 ఎకరాల్లో పీఎం మిత్రా పార్క్ నిర్మాణం జరుగుతోంది. ఇది ప్రపంచ స్థాయి సౌకర్యాలతో కూడి ఉంటుంది. పత్తి ఉత్పత్తిదారులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది. 20 మెగా లీటర్లు పర్ డే కామన్ ఎఫ్లూయెంట్ ట్రీట్మెంట్ ప్లాంట్, 10 మెగావోల్ట్–ఆంపియర్ల సోలార్ పవర్ ప్లాంట్, నిరంతర నీరు, విద్యుత్ సరఫరా, ఆధునిక రోడ్లు, 81 ప్లగ్–అండ్–ప్లే యూనిట్లు వంటి సౌకర్యాలను ఈ పార్కులో అభివృద్ధి చేస్తుంది కేంద్ర ప్రభుత్వం.

## పరిహారం చెల్లించాలి

కమ్యూనల్ అండ్ లెఫ్ట్–వింగ్ ఎక్స్ట్రీమిజం వైలెన్స్ అండ్ క్రాస్–బోర్డర్ ఫైరింగ్' అనే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పథకం అమలులో జరుగుతన్న జాప్యాన్ని సవాలు చేసింది. ఈ పథకం ఉగ్రవాద బాధితులకు ఆర్థిక సహాయం అందించడానికి తీసుకొచ్చింది. అయితే గత కొన్ని సంవత్సరాలుగా కేంద్రం, కేంద్రపాలిత ప్రభుత్వాన్ని అఫిడవిట్లును సమర్పించాలని కోర్టు ఆదేశించింది. కానీ బాధితులు సాయం కోసం ఎదురచూస్తునే ఉంటడంతో కేసు నిలిచిపోయింది. సెప్టెంబర్ ప్రారంభంలో పథకం కింద ఇంకా పరిహారం రాని వారు లేదా అర్హత ఉన్నప్పటికీ చెల్లింపులు నిరాకరించిన వారిపై పూర్తి వివరాలతో కూడిన అఫిడవిట్ ఇవ్వాలని ప్రత్యేకంగా ఆదేశించింది. అయితే, మంగళవారం(సెప్టెంబర్16) విచారణకు అటువంటి అఫిడవిట్ సమర్పించలేదు. ప్రభుత్వం తరఫున హాజరైన సీనియర్ అదనపు అడ్వకేట్ జనరల్ మోహ్సిన్ ఖాదిరీ మాట్లాడుతూ, పిటిషన్లో పేర్కొన్న 71 కేసులు విచారణలో ఉన్నాయని కోర్టుకు తెలిపారు. అందులో 61 మంది బాధితుల వివరాలు బరాముల్లా చీఫ్ మెడికల్ ఆఫీసర్కు పంపామని, వైద్య బోర్డు వికలాంగత శాతం నిర్ధారించిన తర్వాతే తుది పరిహారం ఇవ్వగలమని ఆయన వివరించారు. నివేదికను త్వరగా సమర్పించాలని ఇప్పటికే ఆదేశించినట్లు చెప్పారు. తుది పరిహారం కోసం ఇది అవసరమని తెలిపారు. అలాగే, 10 మంది బాధితులు మరణించారని, అయినప్పటికీ వారి కేసులు కూడా పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. సకాలంలోనే ఈ నివేదికను హోం మంత్రిత్వ శాఖకు పంపుతామని పేర్కొన్నారు. మరో 32 కేసులు అయితే అర్హత లేనివిగా గుర్తించినట్లు చెప్పారు. అవి కాల్పుల ప్రాక్టీస్ ప్రమాదాల వల్ల జరిగినవిగా గుర్తించబడినందున, ఇవి హోంమంత్రిత్వశాఖ మార్గదర్శకాల పరిధిలోకి రావు అని అన్నారు.

**ఉరి ఫౌండేషన్ తరఫున వాదనలు**

తర్వాత ఉరి ఫౌండేషన్ తరఫున న్యాయవాదులు నవీద్ బుఖ్తియార్, అబ్రార్ ఖాన్ మాట్లాడారు. ఈ పిటిషన్ ముఖ్య ఉద్దేశాన్ని సాధించిందని, అయితే, కోర్టు ఒక గడువును విధించాలని తెలిపారు. ఇప్పటికే చాలా కాలం గడిచిందని, బాధిత కుటుంబాలు మరితం కాలం ఎదురుచూడకూడదని వివరించారు. దీనికి ఖాదిరీ బదులిస్తూ ఈ విషయం సంబంధిత అధికారుల పరిశీలనలో ఉందని అన్నారు. అవసరమైన ఉత్తర్వులు ఈ రోజు నుంచి రెండు నెలల్లో జారీ అవుతాయని అన్నారు. మూడు రోజుల్లోగా అఫిడవిట్ను సమర్పిస్తామని హామీ ఇచ్చారు. ఇరువైపులా వాదనలు విన్న తర్వాత చీఫ్ జస్టిస్ అరుణ్ పల్లి, న్యాయమూర్తి రాజ్నేశ్ ఓస్వాల్ ధర్మాసనం కేసును ముగించింది. న్యాయవాదుల చేసిన ప్రకటనల మేరకు పిటిషన్ను క్లోజ్ చేస్తున్నామని పేర్కొంది. అయితే, ప్రతివాదుల సీనియర్ కౌన్సెల్ నిర్దేశిత గడువులోగా అఫిడవిట్ తప్పకుండా సమర్పించాలని ధర్మాసనం ఆదేశించింది. సరిహద్దు పట్టణం ఉరిలోని ఈ స్థానిక నాన్–ప్రాఫిట్ సంస్థ. క్రాస్ బోర్డర్ షెల్లింగ్ అండ్ టెర్రర్ ఎటాక్స్ బాధితులకు 2019 పథకం కింద లభించాల్సిన ప్రయోజనాలు అందడం లేదని పలు సార్లు ఫిర్యాదు రావడంతో కోర్టును ఆశ్రయించింది.

## ఇవ్వాల్సిన పనిలేదు

ప్రత్యేక సమగ్ర సవరణకు కటాఫ్ డేట్గా తీసుకున్నామని గుర్తు చేసింది. బిహార్ ఎన్నికల సంఘం వివరాల ప్రకారం 2003లో చేపట్టిన ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో పాల్గొన్న 4.96 కోట్ల మంది ఓటర్లు దాదాపు 60 శాతం మంది తాగా ఎస్ఐఆర్లో పత్రాలను సమర్పించలేదని చెప్పింది. ఆ కటాఫ్ తేదీకి ముందు ఎస్ఐఆర్లో పాల్గొన్నవారు డేట్, ప్లేస్ ఆఫ్ బర్త్ సహా ఇతర పత్రాలను సమర్పించాల్సిన అవసరం లేదని తెలిపింది. మిగిలిన మూడు కోట్ల మంది అంటే దాదాపు 40 శాతం మాత్రమే జాబితాలోని 12రకాల గుర్తింపు పత్రాల్లో ఒక దానిని సమర్పించారని వెల్లడించింది. కొత్తగా ఓటర్ జాబితాలో చేరేవారు, ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చేవారు మాత్రం అదనంగా డిక్లరేషన్ పత్రాన్ని అందించాలని సూచించింది.

కాగా, దేశవ్యాప్తంగా ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టాలని ఎన్నికల సంఘం ఇప్పటికే నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన తేదీల వివరాలను త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. ఇటీవల రాష్ట్రాల ముఖ్య ఎన్నికల అధికారులతో (సీఈవో) కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకుంది. దేశంలోని చాలా రాష్ట్రాలు 2002–04 మధ్యకాలంలో ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టాయి. వీటిని ప్రజలకు అందుబాటులో ఉంచాలని అన్ని రాష్ట్రాల ఎన్నికల సంఘాలకు ఈసీ సూచించింది. ఈ నేపథ్యంలోనే తమ రాష్ట్రాల్లో చివరిసారి సమగ్ర సవరణ చేపట్టిన అనంతరం ప్రచురించిన ఓటర్ల జాబితాను వెబ్?సైట్?లో అందుబాటులోకి ఉంచుతున్నారు. దేశ రాజధాని దిల్లీలో చివరిసారి 2008లో ఈ ప్రక్రియ చేపట్టగా, ఆ ఓటర్ల జాబితాను సీఈవో వెబ్సైట్లో పెట్టారు. ఉత్తరాఖండ్లో 2006లో నిర్వహించగా, దానికి సంబంధించిన జాబితా కూడా రాష్ట్ర సీఈవో వెబ్సైట్లో ఉంచారు.

ఈ ఏడాది చివర్లో దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్

బిహార్లో ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ తర్వాత దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ నిర్వహిస్తామని ఎన్నికల సంఘం ఇప్పటికే చెప్పింది. వచ్చే ఏడాది తమిళనాడు, బంగాల్, కేరళ, అసోం, పుదుచ్చేరిల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే ఈ ఏడాది చివర్లోనే ఈసీ ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభించే అవకాశాలు కన్పిస్తున్నాయి.

## పోషణ మాసం ఉత్సవాల పోస్టర్ను ఆవిష్కరించిన శాసనసభ్యులు ఉగ్ర



**కనిగిరి, ప్రజలకి చేరువ :** రాష్ట్రీయ పోషణ మాసం 2025 ఉత్సవాలు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 16 వరకు జరుగు కార్యక్రమాల పోస్టర్ ఆవిష్కరణ కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదుగా జరిగింది. ఇందులో భాగంగా స్థూలకాయ నివారణ, శిశు మరియు చిన్నపిల్లల ఆహారాల అల వాట్లు, డిజిటలైజేషన్ వంటి పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కనిగిరి ప్రాజెక్టు సిడిపిఓ పి.సరోజినీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు పార్వతి, సుమతి, మల్లేశ్వరి, ధనలక్ష్మి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ముఖ్యంగా అక్రమ వలసదారులను తొలగించడంతో పాటు ఓటరు జాబితాల సమగ్రతను కాపాడటమే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకుంటునట్లు ఈసీ అంటుంది.

## నాయకా.. సాగిపో

కూడిన బహిరంగ సభ అయినా పవన్ కల్యాణ్ ను మోదీ ప్రత్యేకంగా పలకరిస్తుంటారు. మరోవైపు మోదీ వ్యక్తిత్వం, నాయకత్వం, క్రమశిక్షణ అంటే పవన్ కల్యాణ్ కూ అంతే స్థాయిలో గౌరవం కూడా. ఈ అనుబంధం 2014 నుంచి మొదలై మధ్యలో కొంత కాలం మినహా ఇప్పటికీ 11 ఏళ్లకు పైగా కొనసాగుతోంది. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీఏ కూటమి ఏర్పాటు, గెలుపులో పవన్ కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. అందుకే ఆ తర్వాత జరిగిన ఎన్డీఏ ఎంపీల భేటీలో పవన్ ను మోదీ... ఏకంగా ఈయన పవన్ (గాలి) కాదు ఆంధీ (తుఫాను) అని సంబోధించారు. ఈ ఒక్క మాట సోషల్ మీడియాలో వైరలైంది.

**పవన్ చెప్పిన స్పెషల్ శుభాకాంక్షలివే :** ప్రధాని మోదీ 75వ జన్మదినం సందర్భంగా అపర కుబేరుడు రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ నుంచి ప్రముఖ నటుడు మాధవన్ వరకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నుంచి హైదరాబాద్ లోని సాధారణ అభిమాని వరకు తమ ప్రేమపూర్వక శుభాకాంక్షలు చెబుతున్నారు. ఈ క్రమంలో పవన్ కల్యాణ్ తనదైన శైలిలో పవర్ మెసేజ్ ఇచ్చారు. మోదీని అచంచల క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన వ్యక్తిగా కొనియాడారు. దేశానికి మార్గదర్శక శక్తిగా ఎదిగారని ప్రశంసించారు. సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ లో ఈ మేరకు సందేశంతో పాటు పవన్ వీడియో విడుదల చేశారు.

**పాలనే కాదు ఆత్మవిశ్వాసం, ఐక్యత :** తనదైన శైలి పాలనతోనే కాదు.. దేశ ప్రజల్లో ఆత్మవిశ్వాసం, ఐక్యత పెంపొందించారని ప్రధాని మోదీని పవన్ కొనియాడారు. దేశంలోని ప్రతి పౌరుడు మన సంస్కృతి, వారసత్వం పట్ల గర్వపడేలా చేశారని ప్రశంచించారు. మోదీ చేపట్టిన ఆత్మ నిర్భర్ భారత్ గురించి కూడా ప్రస్తావించిన పవన్.. దానిద్వారా దేశం కోసం అవిశ్రాంతంగా పాటుపడుతున్నారని పేర్కొన్నారు. తనదైన చెక్కుచెదరని సంకల్పం, సమగ్రత, ఆధ్యాత్మిక బలంతో దేశం రూపునే మారుస్తున్న మోదీ జీవితం స్ఫూర్తిదాయకం అని పవన్ కల్యాణ్ ఆకాశానికి ఎత్తారు. ఆరోగ్యం, దీర్ఘాయుష్షుతో మోదీ దేశాన్ని నిరంతరం ముందుకునడిపేలా అచంచల శక్తిని ఆయనకు భగవంతుడు ప్రసాదించాలని పవన్ ఆకాంక్షించారు.

## ఆటంకాలు కలగకుండా అవసరమైన చర్యలు

జిల్లాల నుంచి వెళ్తున్న ఎంపికైన అభ్యర్థుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ బుధవారం సాయంత్రం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జి. సత్యనారాయణ, డీఈవో ఏ.కిరణ్ కుమార్ ఇందులో పాల్గొన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా నుంచి ఎంపికైన 661 మంది అభ్యర్థులను, జోనల్ స్థాయిలో ఎంపికైన ప్రిన్సిపాల్స్, పీజీటీలు, టీజీటీలు 188 మందిని అమరావతి తరలించేందుకు తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ ఈ సందర్భంగా సి.ఎస్. కు వివరించారు. ఒంగోలు నగరంలోని సెయింట్ జేవియర్ హై స్కూల్, ఆగ్జిలియం హై స్కూల్, మంగమూరు డొంకలో ఉన్న రామచంద్ర మిషన్, వెంగముక్కలపాలెంలో ఉన్న క్విస్ ఇంజనీరింగ్ కాలేజీలకు అభ్యర్థులను ఈనెల 18వ తేదీ సాయంత్రం 4 గంటలలోగా తరలించి 19వ తేదీ ఉదయం 9 గంటల వరకు వసతి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. వీరికి అవసరమైన భోజనము, అల్పాహారం సమకూర్చి 19వ తేదీ ఉదయం 9 గంటలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 38 బస్సులలో అమరావతి తరలిస్తామన్నారు. అభ్యర్థులకు వసతి కల్పిస్తున్న సమయంలో తాగునీరు, ఆహారము, పారిశుద్ధ్యము, విద్యుత్ సరఫరా విషయంలో ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఈ శిబిరాలలో ప్రత్యేక మెడికల్ క్యాంపులను కూడా ఏర్పాటు చేసేలా వైద్య అధికారులను ఆదేశించానని, భద్రత పరంగా అవసరమైన బందోబస్తు కూడా కల్పిస్తామని చెప్పారు. అభ్యర్థితో పాటు అమరావతి వచ్చే ఒక సహాయకునికి కూడా ఈ కేంద్రాల్లో ఆశ్రయం కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి బస్సులోనూ విద్యాశాఖ సిబ్బందితోపాటు ఒక పోలీసు కూడా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కాగా, గర్భిణులు, బాలింతలను అమరావతికి తరలింపు నుంచి మినహాయింపు ఇవ్వాలని సి.ఎస్. స్పష్టం చేశారు.

## విశాఖ జిల్లాలో నేడు స్వస్థ్ నారీ

కొనసాగుతాయి. ఇప్పటికే దీనికి సంబంధించి పీహెచ్సీల వారీగా వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు విస్తృత ప్రచారం చేపట్టారు. ప్రధానంగా మహిళలకు ఆరోగ్యంపై అవగాహన పెంచడం, పోషకాహార ఆవశ్యకత గురించి వివరించనున్నారు. కుటుంబాలను స్వశక్తిగా బలపేతం చేయడం కోసం, తల్లీబిడ్డల ఆరోగ్యం ప్రధాన లక్ష్యంగా వైద్య బృందాలు రంగంలోకి దిగుతున్నాయి. ఒక్కో నియోజకవర్గంలో కనీసం 10 వరకూ శిబిరాలను ఏర్పాటు చేస్తారు. వైద్య నిపుణులు, పారామెడికల్ సిబ్బంది అందుబాటులో ఉంటారు. మహిళల్లో ముఖ్యంగా గుండెజబ్బులు, మధుమేహం, నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్లను గుర్తించి తగిన పరీక్షలను నిర్వహిస్తారు. మహిళలు, కిశోరబాలికల్లో రక్తహీనతను గుర్తిస్తారు. క్షయవ్యాధి స్క్రీనింగ్, మానసిక వైద్యసేవలు, వయోవృద్ధులకు ఆరోగ్య పరీక్షలను సైతం చేస్తారు. గర్భిణులకు మదర్ అండ్ ఛైల్డ్ ప్రొటెక్షన్ (ఎంసీపీ) కార్డులను అందిస్తారు. పోషకాహారంపై తగిన అవగాహన, కౌన్సెలింగ్ చేస్తారు. పిల్లల్లో సికిల్సెల్ ఎనీమియా ఉన్నట్లయితే దాన్ని గుర్తిస్తారు. చిన్నారులు, గర్భిణులకు వ్యాధి నిరోధక టీకాలు వేస్తారు. యుక్తవయసు బాలికలకు శుభ్రత గురించి వివరిస్తారు. అయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డులను అందిస్తారు. ప్రతీ పీహెచ్సీకి వైద్యశిబిరాల నిర్వహణకు ఒక్కో నోడల్ అధికారి ఉంటారు. పిల్లల వైద్య నిపుణులు, గైనకాలజిస్టులు, చర్మవ్యాధి నిపుణులు, జనరల్ మెడికల్ అధికారులు ఇందులో పాల్గొంటారు. ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన కార్డులు, 70ఏళ్లు దాటిన వారికి వయో వందన కార్డుల జారీకి వివరాలను ఇందులో నమోదు చేసుకుంటారు. గాజువాక నియోజకవర్గంలో తొలిరోజు 65వ వార్డు గంగవరం యూపీహెచ్సీ వద్ద వైద్యశిబిరాన్ని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్రారంభిస్తారని స్వస్థ్ నారీ–సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నోడల్ ఆఫీసర్, గాజువాక పీహెచ్సీ వైద్యాధికారి శ్రీనివాస్ తెలిపారు. అక్టోబరు 2 వరకు దేశవ్యాప్తంగా సాగే ఈ కార్యక్రమంలో భాగంగా ఆయుష్మాన్ మందిరాలు, ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, వైద్య శిబిరాలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తారు.

## నిరుద్యోగి ఆవేదన సదసుకు హాజరైన
# ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు



**కనిగిరి, ప్రజలకు చేరువ :** ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతల ప్రభాకర్ ఆధ్వర్యంలో బుధవారం విజయవాడలో జరుగుతున్న నిరుద్యోగి ఆవేదన సదస్సు కార్యక్రమానికి కనిగిరి నియోజకవర్గం నుంచి బయలుదేరడం జరిగింది. ఈ సందర్భంగా పోతల ప్రభాకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడం విస్మరించిందన్నారు. ఎన్నికల హామీలను అమలు చేయాలని తక్షణమే నిరుద్యోగ భృతి 3 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ శాఖల్లోని ఖాళీలను వెంటనే భర్తీ చేయాలన్నారు. నియోజకవర్గ కేంద్రంలలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి, నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో ఏఐవైఎఫ్ తరపున భవిష్యత్తులో యువకులను సమీకరించి అనేక ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పుట్టా సుబ్బారావు, జిల్లా నాయకులు మాచపల్లి పూర్ణచంద్ర రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ పవన్ కళ్యాణ్, చింతం రాము, ఎఐటియుసి నాయకులు ఖాసిం పీరా, మల్లెల ఫ్రాన్సిస్, చల్లగాలి రాజేష్ బాబు, రాగిపాటి సాయి కమల్, నూకసాని ఆది, శ్రీరామ రాజమహేంద్ర పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల ఆరోగ్య సంక్షేమమే
# కూటమి ప్రభుత్వ లక్ష్యం

### కార్మికులు అరోగ్యంగా ఉంటేనే పట్టణాలు సౌభాగ్యం : శాసనసభ్యులు ఉగ్ర



**కనిగిరి, ప్రజలకి చేరువ :** పారిశుధ్య కార్మికులు పనితో పాటు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పారిశుధ్య కార్మికుల ఆరోగ్య సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. బుధవారం కనిగిరి పురపాలకసంఘము ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహరెడ్డి స్వచ్ఛత హీ సేవ 2025 కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ కార్మికులు అరోగ్యంగా ఉంటేనే పట్టణాలు సౌభాగ్యంగా ఉంటాయన్నారు. మునిసిపల్ కార్మికులకు ప్రభుత్వ వైద్య సిబ్బంది ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పారిశుధ్య కార్మికుల సేవ కారణంగానే పట్టణ పరిధిలో ప్రజలు ఆరోగ్యంగా ఉంటున్నారని తెలిపారు. మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు ఆరోగ్యం బాగుండాలని వారు చేస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. కార్మికుల ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు నిర్వహించుకుని వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు వహించాలన్నారు. ఈ సందర్భంగా సఫాయి మిత్రులు మరియు వారి కుటుంబాలకు ఆరోగ్య పరీక్షలు, పి.పి.ఈ కిట్ల పంపిణీ,భద్రతా శిక్షణ మరియు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం జరిగింది. మున్సిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి నేతృత్వంలో సఫాయి మిత్ర సురక్ష శిబిరం నిర్వహించబడింది. సుమారు 170 మందికి బి.పి. షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఫణికుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, టిపిఎస్ సువర్ణ కమార్, హెల్త్ అసిస్టెంట్ చేన్నకేశవులు, గుడ్ హెల్ప్ రమేష్ బాబు, అర్బన్ ప్రాధమిక కేంద్రాల వైద్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు, మున్సిపల్, సచివాలయ సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఆయాలకు
# 18500 రూపాయలు ఇవ్వాలి



**కనిగిరి, ప్రజలకి చేరువ :** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఆయాలకు కనీస వేతనము 18వేల 500 రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వ పాఠశాల నాయకులు వై పుల్లమ్మ కోరారు. ఆయాల వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు బుధవారం యూనియన్ ఆధ్వర్యంలో కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పుల్లమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఆయాలుగా పనిచేస్తూ 6వేల రూపాయలు చెల్లించటం జరిగిందని పాఠశాలలో ఉదయము ఎనిమిది గంటల నుండి సాయంత్రం 4. గం వరకు పాఠశాలను, శుభ్రం చేస్తున్నామని ప్రభుత్వ కార్మికులకు గుర్తించి రూ.18 వేల 500 రూపాయలు ఇవ్వాలని కోరారు. వంద మంది విద్యార్థులకు ఒక్క ఆయాను ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వం కక్షపూరితంగా ఆయాలను తొలగించటం జరిగిందన్నారు. వారిని విధులు లోకి తీసుకోవాలని ఆయాలకు నెలకు కనీసం రెండు సెలవులను ఇవ్వాలని అన్నారు. గతంలో పెండింగులో ఉన్న వేతనాలను ఆయాలకు ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అలాగే రాజకీయ వేధింపులను అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జిపి రామారావు ఆయా వర్కర్స్యూనియన్ రాష్ట్ర నాయకులు పుల్లమ్మ, ఏ రమణమ్మ పాలపర్తి సుజాత, కే మనోరమ్మ తదితరులు పాల్గొన్నారు.



## మూలకు చేరిన
# ఆర్‌ఓ ప్లాంట్

### స్పందించని యంత్రాంగం
### బోరు నీరే విద్యార్థులకు గతి

**చీడికాడ ప్రజలకి చేరువ ప్రతినిధి**

ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు సురక్షితమైన తాగునీరు అందించాలని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ మరమ్మతులకు గురై నెలలు గడుస్తున్న అధికారులు మరమ్మతులు చేయించుకోవడంపై సర్వత్రర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని వరాహపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నెలకొల్పిన ఆర్వో ప్లాంట్ మరమ్మతులకు గురైంది. ఈ విషయమై ఉపాధ్యాయులు అధికారులకు తెలిపిన అధికారులు స్పందించలేదు దీంతో బోరు నీటినే విద్యార్థులు తాగాల్సిన దుస్థితి నెలకొంది. అధికారులు ఎప్పటికైనా స్పందించి ఆరో ప్లాంట్ మరమ్మత్తులను చేయించి సురక్షితమైన తాగునీరు అందించాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

## చంద్రన్న బీమా పథకంను
# అందజేసిన ఎమ్మెల్యే ఉగ్ర



**కనిగిరి, ప్రజలకు చేరువ :**

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరా కాలనీచెందిన కొమ్మిరెడ్డివెంకట కొండయ్య ఇటీవల రోడ్డు ప్రమాదం మరణించడంతో తన సతీమణి కొమ్మిరెడ్డి జయమ్మకు 5,00,000/-రూపాయలు చంద్రన్న ప్రమాద భీమను కనిగిరి శాసన సభ్యులు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్య కర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పాఠశాలకు
# బీరువా బహూకరణ



**కనిగిరి, ప్రజలకి చేరువ**

పెద్ద చెర్లోపల్లి మండలం పెదయిర్లపాడు గ్రామస్తులైన అత్యాల ఏలియా 8000 విలువైన బీరువాని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకుబహుకరించడం జరిగినది అదేవిధంగా మొన్నటిదాకా పాఠశాలలో పనిచేసి బదిలీ మీద కందుకూరు వెళ్లిన సోమనాయుడు పాఠశాలకు టేబుల్ మరియు ఎస్ టైప్ కుర్చీని అందించడం జరిగినదిపాఠశాలకు సహాయం చేసిన దాతలనుమండల విద్యాశాఖఅధికారులు జి. సంజీవి ఆర్. శ్రీనివాసులు అభినందించడం జరిగిందిఈ కార్యక్రమంలో ఇర్లపాడు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ సుభాన్ ఉపాధ్యాయులు తదితరులుపాల్గొన్నారు.

## పాఠశాలకు ఏరువ చెంచయ్య
# ఆర్థిక సహాయం



**కనిగిరి, ప్రజలకి చేరువ :** వెంగలాయపల్లి గ్రామానికి చెందిన ఏరువ చెంచయ్య హైదరాబాదులో ఉంటూ సుమన్ టీవీలో వెంగలాయపల్లి పాఠశాలకు చెందిన వీడియో చూసి పాఠశాల ఉపాధ్యాయుడు స్వర్ణ రమణయ్య కి ఫోన్ చేసి పాఠశాల ఉపాధ్యాయుని అభినందించి వారికి ప్రోత్సాహంగా పాఠశాల అభివృద్ధి కోసం బుధవారం 10 వేల రూపాయలను మండల విద్యాశాఖ అధికారుల చేతుల మీదుగా అందించారు పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. పాఠశాల అభివృద్ధి కొరకు సహాయం అందించిన దాత ఏరువ చంచయ్య ని మండల విద్యాశాఖ అధికారులు అభినందించారు. సహృదయంతో పాఠశాల అభివృద్ధికి సహాయపడటం చాలా గొప్ప విషయమని. అలాగే పూర్వ విద్యార్థులు , గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల అభివృద్ధికి సహాయపడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు సంజీవి మరియు శ్రీనివాసులు గ్రామ సర్పంచ్ కరణం తిరుపతయ్యఉపాధ్యాయులు స్వర్ణ రమణయ్య మాధవరావు రంగనాయకులు విద్యా కమిటీ చైర్మన్ వీరాంజనేయులు వైస్ చైర్మన్ మాజీ విద్యా కమిటీ చైర్మన్ వాసు గోపిరెడ్డి లక్ష్మిరెడ్డి విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పసుపులేటి తిరుపతయ్య భౌతిక కాయానికి
# వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నివాళులు



**కనిగిరి, ప్రజలకి చేరువ :** కనిగిరి పట్టణం లో వైఎస్సార్‌సీపీ మహిళా నాయకురాలు పసుపులేటి దుర్గమ్మ భర్త తిరుపతయ్య మరణించిన విషయం తెలుసుకొని బుధవారం ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించిన కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. పసుపులేటి తిరుపతయ్య పవిత్రఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో షేక్ అబ్దుల్ గఫార్,మడతల కస్తూరి రెడ్డి ,పులి శాంతి,దేవకి రాజీవ్,సానికొమ్ము రంగనాయకులరెడ్డి,గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, అయిమల్ల నాగమణి,దరిశి సుబ్రహ్మణ్యం,బొట్టు శ్రీను,చింతలపూడి చెంచులు,తోట అశోక్, బివి నారాయణ,షేక్ సంధాని తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## ఆరోగ్యకరమైన శిశువే దేశానికి
# ఆరోగ్యవంతమైన పునాది

### సిడిపిఓ సరోజిని



**కనిగిరి, ప్రజలకి చేరువ :** ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణంలో శిశు మరియు చిన్న పిల్లల పోషకాహారం అత్యంత కీలకమని సి డి పి ఓ సరోజిని పేర్కొన్నారు. బుధవారం 8వ రాష్ట్రీయ పోషణ్ మాసం సందర్భంగా కనిగిరి పట్టణంలోని పాతురు అంగన్వాడీ కేంద్రం నందు శిశు మరియు చిన్న పిల్లల ఆహారపు అలవాట్లు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ శిశువు పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం, ఆరు నెలల పాటు పూర్తిగా తల్లిపాలనే అందించ డం, ఆ తరువాత పోషకాహారంతో కూడిన అనుబంధ ఆహారం ప్రారంభించడం చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి ఎంతగానో దోహదం చేస్తుందని వారు సూచించారు. ఈ అవగాహన కార్యక్ర మంలో తల్లిదండ్రులకు, సంరక్షకులకు శిశు, చిన్నపిల్లల కోసం అనుసరించాల్సిన ఆహారపు అలవా ట్లు, పరిశుభ్రత, సకాలంలో టీకాలు రోగనిరోధక శక్తిని పెంచే ఆహార పదార్థాల ప్రాముఖ్యత గురించి వివరించారు. ముఖ్యంగా పప్పులు, పండ్లు, ఆకుకూరలు, గుడ్లు, పాలు వంటి పదార్థాలను పిల్లల ఆహారంలో చేర్చాలని నిపుణులు సూచించారు. పిల్లలకు ప్యాకెట్ ఫుడ్, జంక్ ఫుడ్, ఎక్కువ చక్కెర ఉన్న పదార్థాల వాడకాన్ని తగ్గించి, ఆరోగ్యకరమైన అలవాట్లను అలవర్చేలా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కలిగించారు. కార్యక్రమంలో ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ సుమతి, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, అంగన్వాడీ టీచర్లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## లాడ్జి ఓనర్లకు అవగాహన, సూచనలు కల్పిస్తున్న పోలీసులు



**కందుకూరు, ప్రజలకు చేరువ :** పట్టణంలో ఉండే లాడ్జి లకు పోలీసు వారు కొన్ని సూచనలు సలహాలు తెలియజేశారు ఈ సందర్భంగా సిఐ అన్వర్ భాష, ఎస్సై శివ నాగరాజు లాడ్జి ఓనర్లతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లాడ్జిలో రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా నిర్వహించాలని అంతేకాకుండా లాడ్జిలో బస్సు చేయుటకు వచ్చిన వారి వద్ద నుంచి గుర్తింప కార్డు ను చూసిన తరువాతే వారికి రూములు కేటాయించాలని వారు తెలియజేశారు. అంతేకాకుండా మైనర్లకు లాడ్జిలో రూములు కేటాయించకూడదని అలా కేటాయించినట్లయితే కఠిన చర్యలు తప్పవని వారు లాడ్జి ఓనర్లను హెచ్చరించారు. లాడ్జిలో పేకాట కానీ వ్యభిచారం కానీ ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన పోలీసులు తీసుకునే చట్టపరిచర్లకు బాధ్యతలు కాగలరని వారు తెలియజేశారు. అంతేకాకుండా ప్రతి లాడ్జిలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటి పర్యవేక్షణ సక్రమంగా ఉండే విధంగా చూసుకోవాలని అదేవిధంగా ప్రతిరోజు బస చేయు వారి వివరాలు పోలీసు వారికి విధిగా తెలియజేయాలని వారు తెలియజేశారు. అయితే పోలీస్ వారు హెచ్చరికలను ఎవరైనా పాటించని యెడల వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని సీఐ ఎస్ఐ హెచ్చరించడం జరిగింది.

# ఘనంగా రక్త దాతల గ్రూపు వార్షికోత్సవ వేడుకలు



**కందుకూరు, ప్రజలకి చేరువ :** రక్త దాతల వాట్సాప్ సమూహం 9వ వార్షికోత్సవ సందర్భంగా యీ రోజు కందుకూరు బాలికల ఉన్నత పాఠశాల వద్ద జరిగిన రక్త దాన శిబిరం, రక్త దాన ప్రోత్సాహకులకు సన్మానం కార్యక్రమం ఘనంగా జరిగింది. కందుకూరు సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇటీవల మరణించిన అరుదైన ఏబి నెగెటివ్ గ్రూప్ రక్త దాత నత్తా భానుకిరణ్ చిత్రపటానికి సబ్ కలెక్టర్ మరియు కందుకూరు డివిజన్ డీఎస్పీ సిహెచ్‌వి సుబ్రమణ్యం పూల దండ వేసి నివాళులు అర్పించారు. తను కళాశాల రోజుల నుంచి కూడా రక్తదానం చేస్తున్నానని, మా నాన్న గారు వైద్య వృత్తిలో ఉండి తరచుగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసేవారు అని సబ్ కలెక్టర్ అన్నారు. ఈ రోజు స్వచ్ఛందంగా రక్త దానం చేయాలని వచ్చిన అందరినీ అభినందించారు. డీఎస్పీ సిహెచ్ వి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రతి ఏటా పోలీసు అమర వీరుల దినం సందర్భంగా తమ డివిజన్ పోలీసులు అత్యధికంగా రక్త దానం చేస్తుంటారు, అంతే కాక మా కానిస్టేబుల్స్ సుదూర ప్రాంతాలకు వెళ్ళి గుండె బైపాస్ సర్జరీ వంటి రోగులకు అవసరమైన అరుదైన గ్రూపుల రక్తం ఇచ్చి కాపాడుతున్నారని అభినందించారు. కందుకూరు సీఐ అన్వర్ బాషా మాట్లాడుతూ రక్తం ఫ్యాక్టరీలలో తయారు కాదు, మానవత్వం ఉన్నవారు ఒకరి ప్రాణాలు కాపాడాలనీ దానం చేస్తేనే దొరుకుతుంది, అలాంటి మానవతా మూర్తులందరికీ అభినందనలు అన్నారు. సక్షమ్, రెడ్ క్రాస్ కార్యకర్తలు, బీసీ హాస్టల్, విద్యార్థులు, పలువురు యువకులు, పోలీసులు, రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్త దాన ప్రోత్సాహకులకు, రక్త దాతలకు కందుకూరు సీఐ అన్వర్ బాషా శాలువాలు కప్పి, మెమెంటో లతో సన్మానించారు.

# అమెరికా వదిలి బెజవాడకు.. రూ.200 కోట్ల వ్యాపారం సక్సెస్ స్టోరీ..




అమెరికాలో సక్సెస్ ఫుల్ జాబ్స్ వదిలేసి ఇండియాకు తిరిగి రావాలని చాలా మంది అస్సలు చేయని ఆలోచన. వాస్తవానికి చాలా మంది అసలు యూఎస్ వెళ్లి జాబ్ చేయాలి, అక్కడే స్థిరపడాలని డ్రీమ్స్ లో ఉంటుంటారు. అయితే వీటికి విరుద్ధంగా ఏపీకి చెందిన విశ్వనాథ్ కందుల, మిధుల దేవభక్తుని యూఎస్ నుంచి విజయవాడకు తిరిగి వచ్చి వ్యాపారాన్ని ప్రారంభించాలని నిర్ణయించారు. వాస్తవానికి విశ్వనాథ్ కందుల, మిధులా దేవభక్తుని తొలుత యుఎస్‌లోని ఫ్లోరిడా స్టేట్ యూనివర్శిటీలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్నప్పుడు కలుసుకున్నారు. అక్కడ తమ కోర్సులను పూర్తి చేసిన తర్వాత విశ్వనాథ్ ఇండియాకు ఎలక్ట్రానిక్ ఉత్పత్తులను ఎగుమతి చేసే ఒక కంపెనీలో ఉద్యోగంలో చేరాడు. ఇదే క్రమంలో మిధులా జిరాక్స్ కంపెనీలో ఉద్యోగం ప్రారంభించింది. ఈ క్రమంలో ఇండియాలో నాణ్యమైన ఉత్పత్తులు సరసమైన ధరలకు అందుబాటులో లేవని గ్రహించాడు విశ్వనాథ్. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని దేశీయంగా సొంత కంపెనీని ఏర్పాటు చేసి నాణ్యమైన ఎలక్ట్రానిక్ ఉత్పత్తులను విక్రయించాలనే ఆలోచనకు వచ్చాడు. అలా అమెరికాలో 8 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణం తర్వాత ఈ జంట విజయవాడకు తిరిగి వచ్చింది. 2015లో తమ ఆలోచనను ఆచరణలోకి తీసు కొచ్చేందుకు సెమినోల్ ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో కంపెనీని ప్రారంభించారు. అలా Mivi బ్రాండ్ పేరుతో నాణ్యమైన ఉత్పత్తులను అందించటం ప్రారంభించారు. ఈ కంపెనీ కేబుల్స్, ఛార్జర్‌లు, కస్టమ్ డిజైనర్ కేసులు, టెంపర్డ్ గ్లాస్, పవర్ బ్యాంక్‌లు, కార్ యాక్సిసరీస్, ఇయర్‌ఫోన్స్, హెడ్ ఫోన్‌ల వంటి ఆడియో ఉత్పత్తులను విక్రయిం చటం ప్రారంభించింది. కంపెనీ ఈ క్రమంలో 17-35 ఏళ్ల వయస్సు మధ్య వయస్సు ఉన్న కస్టమర్లను టార్గెట్ చేస్తూ ఉత్పత్తులను డిజైన్ చేయటం ప్రారంభించింది. కంపెనీకి మెజారిటీ కస్టమర్లు టైర్ 1 నగరాలకు చెందినవారే. కంపెనీ ప్రధానంగా కస్టమర్ల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని వాటిని పరిష్కరిస్తూ ఉత్పత్తులను తీసుకురావటం కారణంగా యువత నుంచి మంచి డిమాండ్ చూస్తోంది. భారతీయ మార్కెట్లో విక్రయించే యూరోపియన్ ఛార్జర్‌లు ఎలక్ట్రిక్ కరెంట్, వోల్టేజ్ హెచ్చుతగ్గుల మార్పును తట్టుకోలేక పాడైపోవటాన్ని తాము గమనించినట్లు మిధులా పేర్కొన్నారు. అందువల్ల ఇక్కడి పరిస్థితులకు అనుగుణంగా BIS-సర్టిఫైడ్ ఛార్జర్‌లు వోల్టేజ్ హెచ్చు తగ్గులను తట్టుకుని పరికరాలను రక్షించేలా తయారు చేయబడ్డాయి. అయితే తమ ప్రయాణాన్ని తొలుత రూ.3 కోట్లతో ప్రారంభించిన కంపెనీ కేవలం మూడేళ్ల కాలంలో రూ.30 కోట్ల టర్నోవర్ స్థాయికి చేరుకుంది.

### చిన్న ఐపీవో పెద్ద లిస్టింగ్ గెయిన్..

# మార్కెట్లకు ఎదురీది అప్పర్ సర్క్యూట్..




నేడు మార్కెట్లోకి అడుగుపెట్టిన రెండు ఐపీవోలు ఇన్వెస్టర్లకు లాభాల బహుమతిని అందించాయి. దేశీయ స్టాక్ మార్కెట్లు ఒకపక్క భారీ నష్టాలతో కొట్టుమిట్టాడుతుంటే మరో పక్క ఐపీవోలు మాత్రం తమవంతు పని తాము చేసుకుపోతున్నాయి. చిన్న ఐపీవోలు సైతం బెట్టింగ్ వేసిన ఇన్వెస్టర్లకు భారీ లాభాలను తెచ్చిపెడుతున్నాయి. ఇప్పుడు మనం మాట్లాడుకోబోతున్నది టెక్ఎరా ఇంజినీరింగ్ కంపెనీ ఐపీవో గురించే. ఎస్ఎమ్ఈ కేటగిరీలో వచ్చిన కంపెనీ నేడు ఎన్ఎస్ఈలో మెగా లిస్టింగ్ నమోదు చేసింది. ఈ క్రమంలో కంపెనీ షేర్లు వాస్తవ ఇష్యూ ధర కంటే 53 శాతం అధికంగా రూ.125 రేటుకు మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చాయి. కంపెనీ షేర్లను కొనుగోలు చేసేందుకు లిస్టింగ్ తర్వాత ఏర్పడిన డిమాండ్ కారణంగా 5 శాతం అప్పర్ సర్క్యూట్ తాకింది. కంపెనీ తాజా ఐపీవో ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.35.90 కోట్లను విజయవంతంగా సమీకరించింది. వాస్తవానికి కంపెనీ ఐపీవో ఇష్యూ కోసం ప్రైస్ బ్యాండ్ ధరను రూ.75-82గా నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో సబ్‌స్క్రైబర్ల కోసం సెప్టెంబర్ 25 నుంచి సెప్టెంబర్ 27 వరకు అందుబాటులో ఉంచబడింది. ఈ క్రమంలో కంపెనీ ఎలాంటి ఆఫర్ ఫర్ సేల్ లేకుండా పూర్తిగా తాజా ఈక్విటీ షేర్లను విక్రయించింది. నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ కేటగిరీ 128.88 రెట్లు, రిటైల్ విభాగంలో 66.52 రెట్లు, అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారుల కేటగిరీ 31.22 సార్లు బుక్ చేయబడింది. కంపెనీ తాజా ఐపీవో నుంచి సమీకరించిన మొత్తాన్ని సామర్థ్యాల పెంపుకు కొత్త యంత్రాల కొనుగోలు, వర్కింగ్ క్యాపిటల్ అవసరాలను తీర్చడానికి, రోజువారీ కార్యకలాపాల కోసం వినియోగించాలని నిర్ణయించింది.

# మారిన సుకన్య సమృద్ధి ఖాతా రూల్స్




దేశంలో ఆడపిల్లలు కలిగిన చాలా మంది ప్రస్తుతం ఎక్కువగా ఇన్వెస్ట్ చేసిన పథకాల్లో ఒకటి సుకన్య సమృద్ధి యోజన. ఇది ప్రస్తుతం దేశంలోని ప్రజల్లో ఎక్కువ మందికి ఇష్టమైన పథకాల్లో ఒకటిగా కొనసాగుతోంది. మోదీ సర్కార్ స్కీమ్ ప్రవేశపెట్టినప్పటి నుంచి మంచి రాబడితో పాటు భద్రతను కల్పించటం సక్సెస్ వెనుక కారణంగా ఉంది. అయితే అక్టోబర్ 1 నుంచి సుకన్య సమృద్ధి ఖాతాకు సంబంధించిన రూల్స్ మార్పును కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చింది. దీంతో పథకంలో వచ్చిన పెద్ద మార్పులను ఖాతాదారులు తప్పక తెలుసుకోవాలి. లేకపోతే సదరు ఖాతాలు మూసివేతకు గురయ్యే ప్రమాదం ఉంది. కుమార్తెల భవిష్యత్తుకు సంబంధించిన విషయం కాబట్టి ఆలస్యం చేయకుండా మారిన రూల్స్ ప్రకారం నిబంధనలు పాటించటం అత్యవసరం. కొత్త రూల్స్ ప్రకారం ఇకపై తల్లిదండ్రులు లేదా చట్టపరమైన సంరక్షకులు మాత్రమే కుమార్తె పేరుపై ఉన్న సుకన్య సమృద్ధి ఖాతాను నిర్వహించగలరు. ఈ రూల్ పాటించని ఖాతాలను మూసివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మోదీ సర్కార్ 2015లో తొలిసారిగా ఈ పథకాన్ని దేశంలో అమలులోకి తీసుకొచ్చింది. స్కీమ్ కింద కుమార్తె కోసం తల్లిదండ్రులు లేదా చట్టపరమైన సంరక్షకులు ఖాతా ఓపెన్ చేసి పెట్టుబడులను కొనసాగించటం ద్వారా మంచి రాబడిని పొందటంతో పాటు వారి పెళ్లి సమయానికి మంచి ఆర్థిక సాయం అందుతుంది. ఖాతాను అత్యంత తక్కువ సొమ్ము రూ.250తో తెరవవచ్చు. ఏడాదికి గరిష్ఠంగా రూ.1.5 లక్షల వరకు ఇందులో సొమ్మును డిపాజిట్ చేయవచ్చు. ప్రభుత్వం పొదుపు పథకాల్లో అత్యధికంగా 8.2 శాతం వడ్డీని ఆఫర్ చేస్తోంది. అలాగే కొత్త రూల్స్ ప్రకారం ఖాతాను చట్టబద్ధమైన సంరక్షకుడు కాని వ్యక్తి తెరిచినట్లయితే.. ప్రస్తుతం మారిన నిబంధనల ప్రకారం దానిని ఆమె సహజ తల్లిదండ్రులు లేదా చట్టపరమైన సంరక్షకుడికి బదిలీ చేయాల్సి ఉంటుంది. ఉదాహరణకు చాలా గ్రామీణ ప్రాంతాల్లో తాత, అమ్మమ్మ, నాన్నమ్మ, మావయ్య వంటి బంధువులు ఈ ఖాతాలను తెరచినట్లు ప్రభుత్వం గుర్తించింది. అందుకే వాటిని వాస్తవ తల్లిదండ్రుల పేరుమీదకు మార్చాలని నేటి నుంచి అమలులోకి వచ్చిన కొత్త నిబంధనలతో తప్పనిసరి చేయబడింది. ఎవరైనా వ్యక్తి తమ కుమార్తె 5 ఏళ్ల వయస్సు సమయంలో ఏడాదికి రూ.1.5 లక్షల చొప్పున పెట్టుబడిని ఆమెకు 21 ఏళ్లు వచ్చేంత వరకు కొనసాగిస్తే దాదాపు రూ.70 లక్షల వరకు రాబడిని అందుకునే అవకాశం ఉంటుంది. కుమార్తెకు 15 ఏళ్లు నిండిన తర్వాత చదువుల నిమిత్తం బ్యాలెన్స్‌లో 50 శాతం విత్‌డ్రా చేసుకునేందుకు అవకాశం ఉంటుంది.

### అదానీతో పోటీపడుతున్న అనిల్ అంబానీ..

# అతిపెద్ద సోలార్ ప్లాంట్..



దెబ్బతిన్న పులి శ్వాస నుంచి వచ్చే వేడి ఎలా ఉంటుందో ఇప్పుడు అనిల్ అంబానీ చూపిస్తున్నారు. పతనం తర్వాత దశాబ్దాలుగా సైలెంట్‌గా ఉన్న అంబానీ ప్రస్తుతం వ్యాపారంలో పెద్ద అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే లిస్టెడ్ కంపెనీల రుణాలను చెల్లింపును వేగవంతం చేసిన అనిల్ అంబానీ వ్యాపారాన్ని శరవేగంగా ముందుకు తీసుకెళుతూ మిగిలిన దేశీయ బిలియనీర్లతో పోటీపడటం ప్రారంభించారు. ఈ క్రమంలో అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ గ్రూప్ భూటాన్‌లో వ్యాపారం సంపాదించింది. అక్కడ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టును చేపట్టనున్నట్లు ప్రకటించింది. 1,270 మెగావాట్ల సౌర జలవిద్యుత్ ప్రాజెక్టులను అభివృద్ధి చేయడానికి భూటాన్ ప్రభుత్వ వాణిజ్య విభాగం డ్రక్ హోల్డింగ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్ తో భాగస్వామ్యాన్ని సైతం కుదుర్చుకున్నట్లు స్టాక్ ఎక్స్ఛేంజీలకు అందించిన సమాచారంలో వెల్లడించింది. ఈ వెంచర్ కోసం రిలయన్స్ ఎంటర్‌ప్రైజెస్ అనే కొత్త కంపెనీని కూడా ఏర్పాటు చేసింది. కొత్తగా ఏర్పాటు చేయబడిన కంపెనీకి రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, రిలయన్స్ పవర్ లిమిటెడ్ సంయుక్త ప్రమోటర్లుగా ఉన్నాయి. ఈ కంపెనీ రెన్యూవబుల్ అండ్ గ్రీన్ ఎనర్జీ రంగాల్లో వ్యాపార అవకాశాలను అన్వేషిస్తోంది. ఈ ఒప్పందంలో భాగంగా రిలయన్స్ ఎంటర్‌ప్రైజెస్ గెలెఫు మైండ్‌ఫుల్‌నెస్ సిటీలో 250 మెగావాట్ల చొప్పున రెండు దశల్లో 500 మెగావాట్ల సోలార్ ప్లాంట్‌ను నిర్మించనుంది. దీనిని రానున్న రెండేళ్లలో పూర్తిచేయనున్నారు. అలాగే రన్-ఆఫ్-ది-రివర్ హైడ్రో ప్లాంట్ల కోసం భూటాన్ రాయితీ నమూనాలో పనిచేసే 770 మెగావాట్ల చమ్‌ఖర్చు-1 జలవిద్యుత్ ప్రాజెక్ట్ అభివృద్ధిలో సైతం కలిపి పనిచేయనున్నారు. కర్బన ఉద్గారాలను తగ్గించేందుకు భూటాన్ చేస్తున్న ప్రయత్నాలకు రిలయన్స్ గ్రూప్ సహకారం అందించనుంది. ఈ క్రమంలో ఇప్పటికే దీనికి సంబంధించిన భాగస్వామ్య ఒప్పందంపై సంతకాలు జరిగాయి. కాగా రిలయన్స్ ఎంటర్‌ప్రైజెస్ భూటాన్‌లో స్మార్ట్ డిస్ట్రిబ్యూషన్, మీటరింగ్ సిస్టమ్‌లను ఏర్పాటు చేయడంపై కూడా పని చేస్తోంది. రిలయన్స్ ఎంటర్‌ప్రైజెస్, డ్రక్ హోల్డింగ్ మధ్య భాగస్వామ్యం గ్రీన్ ఎనర్జీ డెవలప్‌మెంట్ రంగాల్లో రెండు సంస్థల బలాన్ని పెంచుతుందని డ్రక్ హోల్డింగ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్‌కు చెందిన ఉజ్వల్ దీప్ దహల్ అన్నారు. తాజా పరిణామాల కారణంగా దేశీయ స్టాక్ మార్కెట్లలో అనిల్ అంబానీకి చెందిన కంపెనీలు తమ బుల్ జోరును నిరంతరం కొనసాగిస్తూనే ఉన్నాయి. రిలయన్స్ పవర్ స్టాక్ నేడు 5 శాతం పెరిగి ఎన్ఎస్ఈలో రూ.53.64 వద్ద నేడు ట్రేడవుతున్నాయి. ఇదే క్రమంలో రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ షేర్లు ఎన్ఎస్ఈలో 10.12 గంటల సమయంలో 1.73 శాతం లాభపడి రూ.337.75 వద్ద ఒక్కో షేరు మార్కెట్లో కొనసాగుతోంది. డిసెంబర్ 2018 తర్వాత ఇప్పటి వరకు రిలయన్స్ ఇన్ ఫ్రా స్టాక్ దాదాపు 60 శాతం పెరుగుదలను నమోదు చేసింది.

# రెండో రోజూ పైపైకి గోల్డ్ రేటు..



ప్రపంచవ్యాప్తంగా మిడిల్ ఈస్ట్ యుద్ధ భయాలు పెద్ద ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఈ క్రమంలో నేడు గోల్డ్ రేట్లు మళ్లీ పెరుగుదలను చూశాయి. ప్రస్తుతం ధర గరిష్ఠాల వద్ద ఉండగా రానున్న మరికొద్ది రోజు ల్లో ఇది గ్రాముకు రూ.8వేల మార్కును చేరుకోవచ్చని అంచనాలు ఉన్నాయి. ఈ క్రమంలో పండుగ షాపింగ్ చేయాలని చూస్తున్న తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆందోళన చెందుతు న్నారు. ఇరాన్-ఇజ్రాయెల్ యు ద్ధం వేడి బంగారం, వెండి ధరలను సైతం పైపైకి తీసుకెళుతోంది. 22 క్యారెట్ల పసిడి ధర నిన్నటితో పోల్చితే 100 గ్రాములకు మరో రూ.1000 పెరుగుదలను నమోదు చేసింది. దీంతో దేశంలోని వివిధ నగరాల్లో నేడు పెరిగిన రిటైల్ గోల్డ్ విక్రయ ధరలను పరిశీలిస్తే.. గ్రాముకు చెన్నైలో రూ.7110, ముంబైలో రూ.7110, ఢిల్లీలో రూ.7125, కలకత్తాలో రూ.7110, బెంగళూరులో రూ.7110, కేరళలో రూ.7110, వడోదరలో రూ.7115, జైపూరులో రూ.7125, మంగళూరులో రూ.7110, నాశిక్ లో రూ.7113, మైసూరులో రూ.7110, అయోధ్యలో రూ.7125, బెంగళూరులో రూ.7110, నోయిడాలో రూ.7125, గురుగ్రాములో రూ.7125 వద్ద విక్రయాలు జరుగుతున్నాయి. ఇదే క్రమంలో 24 క్యారెట్ల గోల్డ్ ధర 100 గ్రాములకు నిన్నటితో పోల్చితే నేడు రూ.1100 పెరుగుదలను చూసింది. దీంతో దేశంలోని ప్రముఖ నగరాల్లో పెరిగిన రిటైల్ గోల్డ్ విక్రయ ధరలను పరిశీలిస్తే.. గ్రాముకు చెన్నైలో రూ.7756, ముంబైలో రూ.7756, ఢిల్లీలో రూ.7771, కలకత్తాలో రూ.7756, బెంగళూరులో రూ.7756, కేరళలో రూ.7756, వడోదరలో రూ.7761, జైపూరులో రూ.7771, మంగళూరులో రూ.7756, నాశిక్ లో రూ.7759, మైసూరులో రూ.7756, అయోధ్యలో రూ.7771, బెంగళూరులో రూ.7756, నోయిడాలో రూ. 7771, గురుగ్రాములో రూ.7771 గా ఉన్నాయి. ఏపీ-తెలంగాణలోని నగరాలైన విజయవాడ, గుంటూరు, కాకినాడ, తిరుపతి, నెల్లూరు, అనంతపురం, గుంటూరు, కడప, విశాఖ, హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్, నిజాంబాద్, వరంగల్ నగరాల్లో 22 క్యారెట్ల పసిడి నేటి ధర రూ.7110గా ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.7756 వద్ద కొనసాగుతోంది. అలాగే తాజా వెండి ధరలను తెలుగు రాష్ట్రాల్లో రిటైల్ విక్రయ ధరను పరిశీలిస్తే.. ధర కేజీకి నేడు రూ.1,01,000 వద్ద విక్రయాలు జరుగుతున్నాయి. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు బంగారం ధరల పెరుగుదలకు ఒక కారణంగా నిలిచాయి. భౌగోళిక రాజకీయ అస్థిరత సమయంలో బంగారం తరచుగా సురక్షితమైన ఆస్తిగా కనిపిస్తుంది. ఈ క్రమంలో పెట్టుబడిదారులు బంగారం వైపు మొగ్గు చూపుతారు. ఈ పరిస్థితులు పసిడి ధరను పెంచుతారు. ద్రవ్యోల్బణం, వడ్డీ రేట్లు, విస్తృత ఆర్థిక పరిస్థితులు వంటి ఇతర అంశాలు కూడా బంగారం ధరల కదలికలో పాత్ర పోషిస్తాయి. మీకు బంగారం పెట్టుబడులపై ఆసక్తి ఉంటే వార్తలు మరియు మార్కెట్ ట్రెండ్స్ రెండింటినీ గమనిస్తూ ఉండటం మంచిది.

## సెన్సెక్స్ 1770 పాయింట్స్ క్రాష్



నేడు దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ పతనాన్ని చూశాయి. దీంతో ఇన్వెస్టర్లు లక్షల కోట్ల సంపద నష్టాన్ని చవిచూశారు. ఈ క్రమంలో బెంచ్ మార్క్ సూచీలు తమ ప్రయాణాన్ని భారీ నష్టాల్లో ముగించాయి. ముగింపు సమయంలో సెన్సెక్స్ సూచీ 1769 పాయింట్లు, నిఫ్టీ సూచీ 547 పాయింట్లు, నిఫ్టీ బ్యాంక్ సూచీ 1077 పాయింట్లు, నిఫ్టీ మిడ్ క్యాప్ సూచీ 1334 పాయింట్ల పతనాన్ని చూశాయి. ఈ క్రమంలో అన్ని రంగాలకు చెందిన సూచీలు నష్టాల్లో ముగిశాయి. దీంతో గడచిన రెండు కొన్ని వారాలుగా స్వల్ప కరెక్షన్లతో కొనసాగిన బుల్ జోరు అంతర్జాతీయ కారణాల మధ్య పెద్ద పతనాన్ని చూస్తోంది. ఈ క్రమంలో నేడు బెంచ్ మార్క్ సూచీలు ఒక్కసారిగా భారీ నష్టాల్లోకి జారుకుని పెట్టుబడిదారులకు కన్నీరు మిగిల్చాయి. అయితే దీనికి ఉన్న కీలకమైన కారణాలను పరిశీలిస్తే.. ముందుగా మార్కెట్ రెగ్యులేటర్ సెబీ ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ ట్రేడ్‌కు సంబంధించి పెద్ద మార్పులను ప్రకటించింది. వీటి ప్రకారం ఇంట్రా-డే పొజిషన్ పరిమితి పర్యవేక్షించబడుతుంది. డెరివేటివ్స్ కనీస ట్రేడింగ్ మొత్తం కూడా భారీగా పెంచబడింది. వీటి విషయంలో తెచ్చిన కొత్త మార్పులు నవంబర్ 20 నుంచి అమలులోకి రానున్నాయి. ఈ క్రమంలో ఇండెక్స్ ఆప్షన్స్ బయర్స్ నుంచి ముందస్తుగానే ఆప్షన్ ప్రీమియం వసూలు చేయబడుతుంది. ఎంపిక గడువు ముగిసే రోజున షార్ట్ ఆప్షన్ కాంట్రాక్టులకు 2% అదనపు మార్జిన్ ఛార్జ్ చేయబడుతుంది. అలాగే కనీస ట్రేడ్ మొత్తాన్ని రూ.5 నుంచి రూ.15 లక్షలకు పెంచబడింది. -మార్కెట్ల మెగా పతనానికి దారితీసిన అతిపెద్ద కారణం మధ్యప్రాచ్యంలో ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య అలుముకున్న యుద్ధ వాతావరణం గ్లోబల్ మార్కెట్లను భయాల్లోకి నెట్టింది. ఇజ్రాయెల్, హిజ్బుల్లా మధ్య యుద్ధంలో ఇరాన్ ప్రవేశం భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతను మరింత వేడెక్కించటంతో మార్కెట్లు అలర్ట్ అయ్యాయి.

PRINTED,PUBLISHED AND OWNED BY NARALA MURALI PRINTED AT SUNDAY PRINTING PRESS, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. AND PUBLISHED FROM H NO. 5-212-4, KOTTURU , KANIGIRI, PRAKASAM, ANDHRA PRADESH - 523230 RNI NO : APTEL 2020/80178. CELL : +91 891 934 5606 EDITOR : KUMAR